



# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

శనివారం 15-08-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# అంతర్ రాష్ట్ర బైక్ దొంగల ముఠా గుట్టురట్టు

- 18 బైకుల చోరీ కేసును ఛేదించిన పెబ్బేరు పోలీసులు
- జల్సాల కోసం బైక్ చోరీలను వృత్తిగా మార్చుకున్న అన్నదమ్ములు
- పాత బైకులు, తాళాలు సరిగా లేని వాహనాలే టార్గెట్
- తెలంగాణలో,8 ఆంధ్రప్రదేశ్‌లో 10 వరుస చోరీలు
- 12.50 లక్షల విలువైన 18 బైకుల చోరీ నలుగురిపై కేసు నమోదు



**జల్సాల కోసం బైక్ దొంగతనాలను వృత్తిగా మార్చుకొని, తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వరుసగా బైకులు చోరీ చేస్తూ వాటిని రాష్ట్రం దాటించి విక్రయిస్తున్న అంతర్ రాష్ట్ర బైక్ దొంగల ముఠాను పెబ్బేరు పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. నలుగురు నిందితులను అరెస్టు చేసి, వారి నుంచి చోరీకి సంబంధించిన కీలక వివరాలను పోలీసులు తీసుకొచ్చారని. వనపర్తి జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి, అన్నారు.**

మిగతా 2లో


**వనపర్తి ఆగస్టు 14 క్రైమ్ మిర్రర్**

ఎస్పీ సునీత రెడ్డి శుక్రవారం సాయంత్రం పెబ్బేరు పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. పెబ్బేరు మున్సిపాలిటీ చెలిమిల్ల చెందిన కుర్వ శ్రీరాములు తన బైక్ చోరీకి గురైనట్లు పెబ్బేరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఎస్సై వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో రంగాపూర్ గ్రామ శివారులోని గుర్రంగడ్డ క్రాస్‌రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, పోలీసులను గమనించిన నిందితుడు

# భాగ్యనగర్ కాలనీలో నేడు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

- మైనేని ప్రసన్న జయంతి సందర్భంగా సేవా కార్యక్రమం
- బసవతారకం వైద్య బృందంతో పరీక్షలు
- క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండడం మనందరి బాధ్యత
- ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న రాహుల్ ప్రదీప్

2లో



# త్రివర్ణ పతాకాలతో ముస్తాబైన పాఠశాలలు

- దేశభక్తి గీతాలతో మార్మోగనున్న క్యాంపస్‌లు
- స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళి
- దేశభక్తి స్ఫూర్తిని నింపేలా వేడుకలు

7లో



# సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ మే సబ్ కుచ్ హోతా హై

ఏకపక్షంగా కార్యాలయ సిబ్బంది చేతివాటం కారణంగా రిజిస్ట్రేషన్లు జరిగినట్లు వాదనలు వినిపిస్తున్నాయి. సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ పరిధిలో రిజిస్ట్రేషన్ ల కోసం వచ్చే పెద్ద, పెద్ద వాణిజ్యసముదాయాల భవన యజమానులు ప్రభుత్వానికి చెల్లించే స్టాంపు డ్యూటీ ని ఎగవేసేందుకు వాటిని రెసిడెన్షియల్ భవనాలుగా చూపిస్తూ రిజిస్ట్రేషన్లు చేయించడం ఎక్కడ ఆనవాయితీగా మారిందని ఆరోపణలు ఉన్నాయి. రిజిస్ట్రేషన్ల చట్టం 27 ప్రకారం స్టాంపు డ్యూటీ ఎగవేత పెద్ద నేరమైనప్పటికీ, అధికారుల అండదండలతో కమర్షియల్ భవన యజమానులు ఈ నేరానికి యధేచ్ఛగా పాల్పడుతున్నా రనే విమర్శలు వినిపిస్తున్నాయి. తప్పుడు వివరాలను నమోదు చేసిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నప్పటికీ, ఉన్నతాధికారులు సైతం చూసి చూడనట్లు వ్యవహరించడంతో సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారిందనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం లో ప్రతి రిజిస్ట్రేషన్ కు అధికారులకు ముడుపులు చెల్లించాల్సిందేనా?

డాక్యుమెంట్ రైటర్లు రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే వారి నుంచి ముక్కు పిండి ముడుపులు వసూలు చేస్తున్నారనే ఆరోపణల్లో నిజమెంత??

131 జీవో కు తూట్లు పొడుస్తూ రిజిస్ట్రేషన్లు చేసిన ప్లాట్ల రిజిస్ట్రేషన్లను రద్దు చేయకపోవడం లో అంతర్యమేమిటి?

**సమగ్ర ఆధారాలతో రేపటి సంచికలో వార్తా కథనం...**

# అంతర్ రాష్ట్ర బైక్ దొంగల ముఠా గుట్టురట్టు



అమీర్ హంజా పఠాన్ బైక్‌ను అక్కడే వదిలి పారిపోయేందుకు ప్రయత్నించాడు. పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా పొంతనలేని సమాధానాలు చెప్పడంతో లోతుగా విచారించారు. దీంతో తన సోదరుడు పఠాన్ నబీఖాన్‌తో కలిసి బైకులు చోరీ చేస్తున్నట్లు నేరాన్ని అంగీకరించాడు. నిందితులు ప్రధానంగా పాత బైకులు, తాళం సెట్‌లు పాడైపోయిన వాహనాలు, సైడ్ లాక్ వేయకుండా పార్కింగ్ చేసిన బైకులు, తాళాలు పెట్టి నిర్లక్ష్యంగా వదిలేసిన వాహనాలను టార్గెట్ చేసేవారు. గత రెండు నెలల్లో తెలంగాణలో 8, ఆంధ్రప్రదేశ్‌లో 10, మొత్తం 18 బైకులను చోరీ చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. చోరీ చేసిన బైకులను ఆత్మకూరుకు తరలించి విక్రయించేందుకు లింగాపురం గ్రామానికి చెందిన రమేష్, వెంకటరమణలతో ఒప్పందం చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. బైకులను తాము చోరీ చేసి తీసుకువస్తామని, వాటిని విక్రయిస్తే ఒక్కో బైక్‌కు కమిషన్ ఇస్తామని నిందితులు వారితో డీల్ కుదుర్చుకున్నట్లు తేలింది. పెబ్బేరు, కొత్తకోట, గద్వాల, మానోపాడు, శాంతినగర్‌తో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్, దోర్నాల, పాణ్యం, ఎర్రగొండపాలెం, మార్కాపురం తదితర ప్రాంతాల్లో బైకులను చోరీ చేసినట్లు విచారణలో వెల్లడైంది. చోరీ చేసిన 18 బైకుల మొత్తం విలువ సుమారు రూ.12.50 లక్షలు ఉంటుందని ఎస్పీ తెలిపారు. నిందితుల నేర చరిత్రపై ఎస్పీ వెల్లడించింది ప్రధాన నిందితుడు అమీర్ హంజా పఠాన్‌పై గతంలో ఒక కేసు ఉండగా, అతని సోదరుడు పఠాన్ నబీఖాన్‌పై హత్య, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, దొంగతనం, పీడీ యాక్ట్ తదితర తీవ్రమైన కేసులు కలిపి 14 కేసులు ఉన్నాయని ఎస్పీ తెలిపారు. నబీఖాన్ ఇప్పటికే 13 సార్లు జైలుకు వెళ్లి వచ్చినట్లు వెల్లడించారు. నిందితులపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు.

**నిందితుల వివరాలు**

1. అమీర్ అమ్జా పఠాన్ ఏ అమీర్ ఖాన్, ఇందిరానగర్, ఆత్మకూరు పట్టణం, నంద్యాల జిల్లా, ఆంధ్రప్రదేశ్.
2. పఠాన్ నబీ ఖాన్, గరీబ్‌నగర్, ఆత్మకూరు పట్టణం, నంద్యాల జిల్లా, ఆంధ్రప్రదేశ్.
3. పాతకోట రమేష్, జి. లింగాపురం గ్రామం, బండి ఆత్మకూరు మండలం, నంద్యాల జిల్లా, ఆంధ్రప్రదేశ్.
4. వల్లేపు వెంకటరమణ, లింగాపురం గ్రామం, బండి ఆత్మకూరు మండలం, నంద్యాల జిల్లా, ఆంధ్రప్రదేశ్.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలు తమ వాహనాల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. బైక్‌ను పార్కింగ్ చేసే సమయంలో తప్పనిసరిగా హ్యాండిల్ లాక్, సైడ్ లాక్ వేసి, సాధ్యమైనంత వరకు సురక్షిత ప్రదేశంలో పార్కింగ్ చేయాలి. తాళాలు పెట్టి వాహనాలను నిర్లక్ష్యంగా వదిలివేయడం వల్ల దొంగలకు అవకాశం కలుగుతుంది. పాత బైకులు, తాళాలు సరిగా పనిచేయని వాహనాలు కూడా దొంగల టార్గెట్‌గా మారే అవకాశం ఉంది. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. ప్రజల భద్రతకు భంగం కలిగించే నేరాలకు పాల్పడే వారిపై వనపర్తి జిల్లా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారు. అంతర్ రాష్ట్ర స్థాయిలో నేరాలకు పాల్పడుతున్నా నిందితులను గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. అని ఎస్పీ స్పష్టం చేశారు. కేసును ఛేదించడంలో సమర్థవంతంగా పనిచేసిన వనపర్తి డీఎస్పీ గిరిబాబు, కొత్తకోట సీఐ రాంబాబు, పెబ్బేరు ఎస్సై వెంకటేష్ గౌడ్లను ఎస్పీ అభినందించారు. అదేవిధంగా నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్ రెడ్డి, కానిస్టేబుళ్లు నరసింహా, విజయ్, రైటర్ ఆంజనేయులులను నగదు బహుమతితో అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# భాగ్యనగర్ కాలనీలో నేడు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

**కూకట్‌పల్లి, ఆగస్టు 14 (క్రైమ్ మిర్రర్) :** క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజల్లో ముందస్తు అవగాహన పెంచి, ప్రాథమిక దశలోనే వ్యాధిని గుర్తించేందుకు ఈ నేడు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు సీనియర్ జర్నలిస్ట్, మైత్రి కన్‌స్ట్రక్షన్స్ ఎండీ దాసరి రాహుల్ ప్రదీప్ తెలిపారు. తన మాతృమూర్తి మైనేని ప్రసన్న జయంతిని పురస్కరించుకుని ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వివరించారు. భాగ్యనగర్ కాలనీలోని మర్రి గోల్డ్ అండ్ డైమండ్స్ వెనుక భాగంలో నేడు 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ వైద్య శిబిరం కొనసాగుతుంది. ప్రతిష్టాత్మక బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వైద్య బృందం ఇక్కడ ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. 30 ఏళ్లు దాటిన మహిళలు, పొగాకు, మద్యం అలవాటు ఉన్నవారు, కుటుంబంలో క్యాన్సర్ చరిత్ర ఉన్నవారు, శరీరంలో అనుమానాస్పద లక్షణాలు ఉన్నవారు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా రాహుల్ దాసరి పిలుపునిచ్చారు. ఈ వైద్య శిబిరంతో పాటు మధ్యాహ్నం 1 గంటకు అదే ప్రాంగణంలో అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రజలు, స్థానికులు పెద్ద సంఖ్యలో విచ్చేసి ఈ ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని రాహుల్ ప్రదీప్ కోరారు.

# 130 మంది నుంచి రూ.33 కోట్ల వసూలు

వినాయకుడి లడ్డూను ప్రసాదంగా పంచి.. అమాయక ప్రజలను అధిక లాభాల పేరుతో రూ.33కోట్లు వసూలు చేసి, మోసగించిన కొండపల్లి గణేష్ అలియాస్ బంగార్ రాజును ఈఒడబ్ల్యూ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం... మైహోమ్ బుజాలోని ఓ అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్‌ను అద్దెకు తీసుకుని నివాసమున్న కొండపల్లి గణేష్ అలియాస్ బంగార్‌రాజు వినాయక చవితి వేడుకల్లో లడ్డూను వేలంపాటలో దక్కించుకుంటాడు. ఈ విధంగా దక్కించుకున్న లడ్డూను సదరు అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉండేవారందరికీ ప్రసాదంగా పంచుతూ తన పరిచయాలను పెంచుకుంటాడు. ఈ క్రమంలో 2025లో గణేష్‌కు మొదట ఇద్దరు దంపతులు పరిచయమయ్యారు. ఈ పరిచయాన్ని ఆసరాగా చేసుకున్న నిందితుడు తనకు లిక్కర్, రియల్‌ఎస్టేట్ వ్యాపారాలు ఉన్నాయని, తన వ్యాపారంలో పెట్టుబడులు పెడితే ప్రతి నెలా వచ్చిన ఆదాయంపై 6 శాతం లాభాలను చెల్లిస్తానని నమ్మబలికాడు. దీంతో సదరు జంట 2025 అక్టోబర్‌లో రూ.39లక్షలు పెట్టుబడి పెట్టి, నెల రోజుల తరువాత లాభాలు ఇవ్వాలని అడిగారు. దీంతో ఇవాళ, రేపు అంటూ కాలం వెళ్లదీయడంతో అనుమానం వచ్చిన బాధితులు నిందితుడు నివాసం ఉండే ఫ్లాట్‌కు వెళ్లి చూడగా అతడు ఫ్లాట్ ఖాళీచేసినట్లు తెలిసింది.




# పూర్వ విద్యార్థి సేవాభావం

**తల్లి జ్ఞాపకార్థం పోడియం అందజేసిన కోమటిరెడ్డి అనిత**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి జడ్.పీ.హెచ్.ఎస్. పెద్దకాపర్తి పాఠశాలకు పూర్వ విద్యార్థిని, 1985--86 బ్యాచ్‌కు చెందిన కోమటిరెడ్డి అనిత తన తల్లి కోమటిరెడ్డి లక్ష్మమ్మ జ్ఞాపకార్థం పోడియంను బహూకరించారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు తమ వంతు సహకారం అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీఠం శ్రీధర్ మాట్లాడుతూ, పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ విద్యాసంస్థను గుర్తు చేసుకుంటూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం స్ఫూర్తిదాయకమన్నారు. తల్లి జ్ఞాపకార్థం పాఠశాలకు పోడియం అందజేసిన కోమటిరెడ్డి అనితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అవసరాలను గుర్తించి ఉపయోగకరమైన సామగ్రిని అందించడం ద్వారా విద్యార్థులకు మరింత సౌకర్యం కలుగుతుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. పూర్వ విద్యార్థులు భవిష్యత్తులోనూ పాఠశాల అభివృద్ధికి సహకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి పొట్లపల్లి వెంకన్న, పాఠశాల ఎస్ఎంసీ మాజీ వైస్ చైర్మన్ నీలకంఠ నరేష్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పాల్గొని కోమటిరెడ్డి అనితను అభినందించారు. తల్లి జ్ఞాపకాన్ని పాఠశాల సేవతో ముడిపెట్టి, విద్యార్థులకు ఉపయోగపడేలా పోడియం అందజేయడం పట్ల పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# శాకాంబరీ దేవిగా కనకదుర్గమ్మ

**పూర్ణకుంభంతో ఎమ్మెల్యే వేముల వీరేశంకు స్వాగతం**

**ఆలయ కమిటీకి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే**

**చిట్యాల క్రైమ్ మిర్రర్ :** చిట్యాల మున్సిపాలిటీ లోని శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా చిట్యాల శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయంలో అమ్మవారిని శాకాంబరీ దేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. పంచామృత అభిషేకం, గణపతి పూజ, మంటపారాధన, గోపూజ తదితర పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి వడి బియ్యం సమర్పించారు. ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, అమ్మవారి కృపాకటాక్షాలు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. శ్రావణమాస ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ చైర్మన్, డైరెక్టర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీత రమేష్, వైస్ చైర్‌పర్సన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, ప్రధాన అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ డైరెక్టర్లు, కౌన్సిలర్లు, భక్తులు, పట్టణ ప్రముఖులు, సేవకులు పాల్గొన్నారు.



# కడ్తాల్‌లో ప్రభుత్వాసుపత్రి నిర్మాణానికి విజయ పాలశీతలీకరణ కేంద్రం స్థలం వినియోగించాలి

**పాలశీతలీకరణ కేంద్రానికి ప్రత్యామ్నాయ భూమి కేటాయించాలి**

**అసెంబ్లీ ఎన్నికల నేపథ్యం.. గత పాలకవర్గం గడువు ముగియడంతో ముందుకు సాగని ప్రతిపాదన**

**మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** శ్రీశైలం ప్రధాన రహదారిపై వేగంగా అభివృద్ధి చెందుతున్న కడ్తాల్ మండల కేంద్రంలో ప్రభుత్వాసుపత్రి ఏర్పాటు చేయాలని మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు. మండల కేంద్రంలో ప్రభుత్వాసుపత్రి లేకపోవడంతో అత్యవసర వైద్యం అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రధాన రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ, ప్రమాద బాధితులకు సకాలంలో వైద్యం అందించే సౌకర్యం లేకపోవడంతో పలువురు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయని పేర్కొన్నారు. గత పాలకవర్గ హయాంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో ప్రభుత్వాసుపత్రి ఏర్పాటుకు రూ.1.43 కోట్లు మంజూరైనప్పటికీ, అనువైన ప్రభుత్వ స్థలం అందుబాటులో లేక పనులు ముందుకు సాగలేదని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధీనంలో ఉన్న విజయ పాలశీతలీకరణ కేంద్రం స్థలం సుమారు 2 ఎకరాల 20 గుంటలు, దానికి ఆనుకుని ఉన్న శిఖం భూమి సుమారు 30 గుంటలు కలిపి మొత్తం దాదాపు 3 ఎకరాల 10 గుంటలు ప్రభుత్వాసుపత్రి నిర్మాణానికి అనువుగా ఉంటుందని లక్ష్మీనరసింహారెడ్డి తెలిపారు. ఈ స్థలాన్ని ఆసుపత్రి కోసం కేటాయించి, పాలశీతలీకరణ కేంద్రానికి సమీపంలోని ప్రభుత్వ భూమిలో రెట్టింపు విస్తీర్ణంలో ప్రత్యామ్నాయ స్థలాన్ని ప్రభుత్వం కేటాయించాలని గతంలో పలుమార్లు ప్రజాప్రతినిధులను, అధికారులకు వినతులు ఇచ్చినట్లు తెలిపారు. పాలశీతలీకరణ కేంద్రం నుంచి వెలువడే వ్యర్థాల కారణంగా సమీపంలోని ఉపరాశి కుంట కలుషితమవుతున్నదని, దుర్వాసనతో పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్‌లో జూనియర్ కళాశాల ఏర్పాటు కూడా అవసరమని, అదేవిధంగా ప్రజలకు అనుకూలమైన ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాలశీతలీకరణ కేంద్రానికి వివిధ గ్రామాల నుంచి ప్రతిరోజూ పాలు వాహనాలలో వచ్చి, అక్కడి నుంచి హైదరాబాద్‌కు పాలు వాహనాలలో తరలిస్తున్నందున, సమీపంలోని ప్రత్యామ్నాయ ప్రభుత్వ స్థలానికి కేంద్రాన్ని తరలించడం వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత భవనం శిథిలావస్థ స్థితిలో ఉన్నందున ప్రభుత్వం ప్రత్యామ్నాయ స్థలం మరియు నూతన నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు. ఈ అంశంపై గత పాలకవర్గం ప్రభుత్వ పెద్దలు, అధికారులను కలిసి వివరించినట్లు, అసెంబ్లీ ఎన్నికలు రావడం ,పాలక వర్గం గడువు ముగియడంతో పనులు ముందుకు సాగలేదని తెలిపారు. కడ్తాల్ మండల ప్రజల చిరకాల కోరికగా ఉన్న ప్రభుత్వాసుపత్రి నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ విషయంపై పార్టీలకతీతంగా ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు అఖిలపక్షంగా సమావేశమై సమగ్రంగా చర్చించి, అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకోవాలని లక్ష్మీనరసింహా రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# యోగసాధన, ప్రాణాయామం తో ఆరోగ్యం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** అందరు యోగసాధన ప్రాణాయామం చేయడం తో ఆరోగ్యం గా ఉండవచ్చని సంకల్ప క్రియ యోగ గురువు రఘు గురూజీ అన్నారు. చిట్యాల లో ఈనెల 6వ తేది నుండి శ్రీ దత్త ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఉచిత సంకల్ప క్రియా యోగా శిక్షణా కార్యక్రమం శనివారం పూర్తి కాగా ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా యోగసాదకులనుద్దేశించి రఘు గురూజీ మాట్లాడుతూ ఆధునిక కాలం లో చాలా మందికి అనారోగ్య సమస్యలు తీవ్రమవుతున్నాయని వాటి పరిష్కారం కోసం అష్టకష్టాలు పడుతున్నారన్నారు. దైనందిన జీవితంలో మార్పులు తీసుకొచ్చేందుకు అనారోగ్య సమస్యలను తొలగించుకునేందుకు ఆసుపత్రుల చుట్టూ తిరగలేక మందులు వేసుకులేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి మందులు లేకుండా ఆరోగ్యంగా ఉండాలంటే ఒక్కటే పరిష్కార మార్గమని అదే ఎలాంటి ఖర్చులేని యోగసాధనే అని అన్నారు. నిత్యం యోగసాధన, ప్రాణాయామం, ధ్యానంతో అమృతాహారం టి అనారోగ్యం దూరమై ఆరోగ్యం గా జీవించవచన్నారు. ప్రతి ఒక్కరు యోగసాధన, ప్రాణాయామం, ధ్యానం నిత్య జీవితం లో భాగం చేసుకుని అమృతహారంను తీసుకుంటికి ఆరోగ్యవంతమైన జీవనాన్ని కొనసాగించాలని కోరారు.లి అనంతరం యోగసాదకులతో గ్రూప్ ఫోటో దిగారు. కార్యక్రమం లో యోగ శిక్షకుడు దన్నాడ నాయుడు, బూరుగు కృష్ణయ్య, కంచర్ల ఈశ్వరయ్య, కాచం వెంకటేశ్వర్లు, మాస శ్రీనివాస్, రేగొండ వేణుమాధవ్, కాచం రమేష్, పాలాది రమేష్ కాచం జ్యోతి, పందిరి అర్చన, దాడి అరుణ, లక్ష్మి, అనిత తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా బద్రి ప్రకాష్ పదవీ బాధ్యతల స్వీకరణ

**మంచిర్యాల, ఆగస్టు 14: (క్రైమ్ మిర్రర్) :** మంచిర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవం శుక్రవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో కోలాహలంగా జరిగింది. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రామగిరి బానేష్, వైస్ చైర్మన్‌గా జాలే లింగయ్యతో పాటు డైరెక్టర్‌గా బద్రి ప్రకాష్ ,ఇతర పాలకమండలి సభ్యులు తమ పదవీ బాధ్యతలు చేపట్టారు. మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వీరందరూ అధికారిక నియామక పత్రాలపై సంతకం చేశారు. ఈ కార్యక్రమానికి మేయర్ ధరణి మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య మహేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కార్పొరేటర్ తూముల నరేష్, టీపీసీసీ నాయకులు చిట్ల సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పదవీ బాధ్యతలు చేపట్టిన చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ బద్రి ప్రకాష్‌తో పాటు ఇతర



సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ బద్రి ప్రకాష్ మాట్లాడుతూ... తమపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మార్కెట్‌కు వచ్చే రైతాంగానికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా మహిళా సంఘాలు పనిచేయాలి

### డిజిటల్ మోసాల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలి

### స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా జరుపుకోవాలి

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తెలంగాణ వీరనారి మహిళా సంఘం జిల్లా కమిటీ సమావేశం సిహెచ్ సత్యవతి అధ్యక్షతన అంబేద్కర్ భవనము ప్రాంగణంలో జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ వీరనారి మహిళా సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు పి ఆర్ దేవి పాల్గొని మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా మహిళా సంఘాలు పనిచేయాలని కోరారు. నేడు జరగబోయే స్వాతంత్ర్య వేడుకలలో మన దేశభక్తిని చాటి చెప్పేలా భారత జాతీయ జెండా రెపరెపలాడేలా ఎగిరివేయాలని అన్నారు . స్వాతంత్ర్యం వచ్చి 8 దశాబ్దాలవుతున్నా మహిళలలు ఇళ్లల్లో గాని మరియు ఉద్యోగంలో గాని, సమాజంలో, ప్రయాణంలో ప్రతిరోజు ఎక్కడో ఒకచోట అవమానాల పాలవుతున్నారని పేర్కొన్నారు . రోజురోజుకు ఆడపిల్లలపై మహిళలపై హత్యాచారాలు మానభంగాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు . ఎప్పుడైతే మహిళలకు ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేసి కొత్త చట్టాలు తీసుకొస్తారో అప్పుడు సమాజంలో మహిళలకు అరుదైన గౌరవం దక్కిందన్నారు. ఒకప్పుడు స్వాతంత్ర్య దినోత్సవం వస్తోందంటే పిల్లల్లో ఆనందం ఉండేది . స్కూల్ అంతా పండుగ వాతావరణం ఉండేది . నేడు అదే పండుగ కేవలం మొక్కుబడి తంతుగా, ఓ సెలవు దినంగా మారిపోయింది . రాష్ట్రంలో రాబోయే కార్పొరేషన్ ఎన్నికలలో మహిళలకు ఎక్కువ



ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఫ్రీగా స్కిల్ ట్రైనింగ్ ఇచ్చి స్కిల్ పోర్టల్ ద్వారా సంబంధిత సేవలను అందించి ట్రాన్స్పోర్ట్, స్టే , ఫుడ్, స్టడీ మెటీరియల్ , ఎగ్జామ్ ఫీ, సర్టిఫికేషన్ వంటి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఇంటికే పరిమితమైన మహిళలు అనారోగ్యం ఆహార అలవాట్లు పై అవగాహన కలిగి ఉండాలి అలాగే డిజిటల్ మోసాల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పేదలకు ఇచ్చే రూ.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల విషయంలో ప్రభుత్వం వందల రూల్స్ పెట్టకుండా సానుకూలంగా స్పందించాలని కోరారు . రానున్న రోజుల్లో తెలంగాణ వీరనారి మహిళా సంఘం జిల్లా మహాసభలతో పాటు అన్ని జిల్లాల్లో కమిటీలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వీరనారి మహిళా సంఘం జిల్లా నాయకులు కటకం వెంకటలక్ష్మి తిప్పర్తి రమ్య మండల్ భవాని బత్తుల ఉపేంద్ర పరిక భవాని ఎస్ స్రవంతి బంక స్వాతి తల్లాడ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

# ప్రజల వద్దకు కాంగ్రెస్ నాయకులు -- సమస్యల పరిష్కారమే లక్ష్యం

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు14/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో శుక్రవారం రోజు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపట్టిన మార్నింగ్ వాక్ కార్యక్రమం రెండోవ రోజు ఉత్సాహంగా కొనసాగింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీలో కాంగ్రెస్ నాయకులు ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన వారికి సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాలను ప్రజల నుంచి తెలుసుకున్నారు. పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్, ఉచిత విద్యుత్, రైతు సంక్షేమం, మహిళలు, పేదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించారు. నాయకులు తమ వద్దకు వచ్చి సమస్యలను స్వయంగా తెలుసుకోవడం పట్ల స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరంతరం కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# టీటీడీ భూమిపై ఏసీబీ, విజిలెన్స్ విచారణ జరపాలి

### మళ్లీ నిరాహార దీక్షకు సిద్ధం: సంజయ్ దాస్ గౌడ్



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ లోని టీటీడీ కల్యాణ మండపం నిర్మాణానికి కేటాయించిన భూమి అన్యాక్రాంతంపై ఏసీబీ, విజిలెన్స్ శాఖలతో సమగ్ర విచారణ జరిపించాలని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ డిమాండ్ చేశారు. 16 ఏళ్ల క్రితం టీటీడీ కల్యాణ మండపం కోసం నిరాహార దీక్ష చేపట్టిన విషయాన్ని గుర్తుచేస్తూ, భూమికి సంబంధించిన పాత రికార్డులు, కొలతలు, హామీలు, ప్రస్తుత పరిస్థితులపై విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. 1.12 గుంటల భూమి తగ్గిన అంశంతో పాటు కబ్జా ఆరోపణలను అధికారిక రికార్డుల ఆధారంగా తేల్చాలని, అక్రమాలు రుజువైతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రయోజనాల కోసం అవసరమైతే మళ్లీ నిరాహార దీక్ష చేపడతానని ప్రకటించారు

# రాయిపల్లిలో ప్రజల సమస్యలపై కాంగ్రెస్ నాయకుల మార్నింగ్ వాక్ కార్యక్రమం



**ఆత్మకూరు(ఎం),ఆగస్టు14/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాయిపల్లి గ్రామం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు రాయిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్నింగ్ వాక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను, పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్, ఉచిత విద్యుత్, రైతు సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిరంతరం కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు 14/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం),మండలం రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన మంచోజు సత్తయ్య భార్య మంచోజు శశిరేఖ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మహేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్రపటానికి నివాళులుర్పించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ మృతురాలి కుటుంబానికి 5,000 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బత్తిని భరత్ ,వైస్ చైర్మన్ కరే ఐలయ్య,మల్లెల పర్వతాలు, అవుల మల్లయ్య, బండి నరేష్, గురుకు యాదగిరి, మల్లెపాక పరశురాములు, కందుకూరి సోమన్న, బాకీ పరశురాములు, మహంకాళి బిక్షపతి, మల్లెపాక నరేష్, స్వామి మౌర్య, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ జర్నలిస్టుల ఆత్మ గౌరవ ప్రతీక టియుడబ్ల్యూజె హెచ్ 143

స్వరాష్ట్ర ఉద్యమానికి దండుగా నిలిచింది మనమే...

ఇండ్ల స్థలాలు జర్నలిస్టుల హక్కు

ప్రతి జర్నలిస్టుకి కార్పొరేట్ వైద్యం అందించాలి...

టియుడబ్ల్యూజె హెచ్ 143 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** తెలంగాణ జర్నలిస్టు ల ఆత్మ గౌరవ ప్రతీక టియుడబ్ల్యూజే హెచ్ 143 అని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో యూనియన్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు చంద్ర శేఖర్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్లా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, రాష్ట్ర నాయకులు యోగి, డిల్లి భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా మారుతి సాగర్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ జర్ణస్టులు ఎన్నో అగచాట్లు పడ్డారని అన్నారు.అన్నాడు తెలంగాణ జర్నలిస్ట్ ల పై నిషేధాలు విధించారని అన్నారు.సాగర హారం,మిలియన్ మార్చ్,ఉస్మానియా విద్యార్థి ఉద్యమాలకు దండుగ నిలిచింది మన యూనియనే అని అన్నారు. తెలంగాణ రాక ముందు టి యు డబ్ల్యు జే ఐజేయు జర్నలిస్టు లకు చేసిశీదేమి లేదని దుయ్యబట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా నాటి టిఆర్ఎస్ అధికారంలో పలు జిల్లాల్లో జర్నలిస్టులకు ఇల్ల స్థలాలు ఇచ్చామని గుర్తు చేశారు.మీడియా అకాడమి ద్వారా జర్నలిస్టు ల సంక్షేమ నిధి 10కోట్ల సంక్షేమ నిది ఇచ్చారని గుర్తు చేశారు.అన్నాడు కేసీఆర్ ఇచ్చిన సంక్షేమనిది వడ్డీతో నే నేడు కాంగ్రెస్ పాలకులు జర్నలిస్టు కు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కనుసన్నల్లో నడుస్తున్న ముద్ర పెపర్ కు అప్పనంగా అక్రీడియేషన్ కార్డు లు ఇచ్చారని అన్నారు.రాష్ట్రంలో అనర్హత కలిగిన పత్రికలకు ఆక్రిడీయేషన్ ఇచ్చారని అన్నారు.ఏజెన్సీ ప్రాంత రిపోర్టర్ లకు కార్డు లు వస్తాయని అన్నారు.ఆక్రీడేషన్ హెల్త్ కార్డుల .విషయంలో సీఎం రేవంత్ రెడ్డి పాత్రికేయులకు వంచించరాని అన్నారు.11వేల సభ్యులతో మనే రాష్ట్రంలో ఏకైక పెద్ద సంగమని అన్నారు. పోరాటం మనకు కొత్తకాదని టియుడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర కోశాధికారి యోగి అన్నారు. జర్నలిస్టు లు చాలా సమస్యలు ఎదుర్కొన్నారు.మన యూనియన్ అధికారంలో ఉన్నప్పుడు జర్నలిస్టుల సంక్షేమానికి కొత్త కొత్త పథకాలు ప్రవేశ పెట్టామని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంత రిపోర్టర్లు పత్రికలు తీరని అన్యాయానికి గురయ్యాయని అన్నారు. నాటి సీఎం కేసీఆర్ జర్నలిస్టు ల సంక్షేమం కోసం 10 కోట్ల నిధులు అడిగితే 40కోట్ల రూపాయలు మంజూరు చేసిన ఘనత కేసీఆర్ దని అన్నారు. కొవిడ్ బారిన పడ్డ జర్నలిస్టు లకు 1రావెలుమొదటి విడత 20వెలు రెండో విడత మంజూరు చేశామని అన్నారు. ఐక్యంగా ఉద్యమాల ద్వారానే మన సమస్యాలను పరిష్కారం చేసుకోవాలని అన్నారు. ప్రతి జర్నలిస్టు టి యు డబ్ల్యు జే హెచ్ 143లో సబ్యత్వం కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా నాయకులు చందు నాయక్,హమ్మదుల్లా,శేఖరా చారి, రావఫ్,నాగశేష చారి,నియోజక వర్గ నాయకులు దుబ్బ నాగేశ్వర్, ఫయాజ్, యూసఫ్, దేవరాజ్, అశోక్ రెడ్డి, జాశీగిర్ ఫాష పాల్గొన్నారు.



# కొత్తపేటలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

80 ఏళ్ల స్వాతంత్ర్యం: రాజకీయ స్వేచ్ఛ నుంచి ఆర్థిక స్వేచ్ఛ వరకు...!

**ఈ ఆగస్టు 15తో భారతదేశం స్వాతంత్ర్యం పొంది 80 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా.. ఒక పౌరురాలిగానే కాకుండా, ఆర్థిక శాస్త్ర అధ్యాపకురాలిగా ఆలోచిస్తే..**



1947లో భారత్ రాజకీయ స్వాతంత్ర్యాన్ని సాధించింది. మనలను మనమే పాలించుకునే, మన చట్టాలను మనమే రూపొందించుకునే, మన భవిష్యత్తును మనమే నిర్ణయించుకునే హక్కును పొందాము. అది భారత చరిత్రలో ఒక మహత్తర ఘట్టం. అయితే 80 సంవత్సరాల ప్రయాణం తర్వాత ఒక ప్రశ్న మన ముందుంది--- లిలిప్రతి భారతీయుడూ ఆర్థిక స్వేచ్ఛను కూడా సాధించాడా? రాజకీయ స్వేచ్ఛ అంటే ఓటు వేసే హక్కు, స్వేచ్ఛగా మాట్లాడే హక్కు, మన పాలకులను మనమే ఎన్నుకునే హక్కు. కానీ ఆర్థిక స్వేచ్ఛ అంతకంటే లోతైనది. పేదరికంలో చిక్కుకోకుండా, తగిన ఆదాయం, ఉపాధి, విద్య, వైద్యం, భద్రత, గౌరవంతో జీవించగలగడమే నిజమైన ఆర్థిక స్వేచ్ఛ.

### యువత.. మన బలమా? సవాలా?

భారతదేశానికి ప్రపంచంలోనే అతిపెద్ద యువ జనాభాల్లో ఒకటి ఉంది. ఇది మనకు అపారమైన అవకాశాన్ని అందిస్తోంది. ఆర్థిక శాస్త్రంలో దీనిని లిలి'డెమోగ్రాఫిక్ డివిడెండ్'లిలి అంటారు. యువతకు నాణ్యమైన విద్య, నైపుణ్యాలు, తగిన ఉపాధి లభిస్తే భారత ఆర్థిక వ్యవస్థను దశాబ్దాల పాటు ముందుకు నడిపించే శక్తిగా వారు మారగలరు. అదే సమయంలో విద్య, ఉపాధి అవకాశాలు అందుబాటులో లేకపోతే ఇదే యువ జనాభా నిరుద్యోగం, నిరాశకు కారణమయ్యే ప్రమాదం ఉంది. భద్రమైన భవిష్యత్తు కోసం ఆశిస్తూ కష్టపడుతున్న అనేక మంది విద్యార్థులను ప్రతిరోజూ చూస్తున్నాను. వారికి ఆ భవిష్యత్తు లభిస్తుందా లేదా అనేది మనం ఈరోజు తీసుకునే నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది.

### ధరలు, పేదరికం.. సామాన్యుడి రోజువారీ పోరాటం

ఆర్థిక శాస్త్ర తరగతిలో 'ద్రవ్యోల్బణం' ఒక గ్రాఫ్‌గా కనిపించవచ్చు. కానీ సాధారణ కుటుంబ జీవితంలో అది వేరే రూపంలో కనిపిస్తుంది. కూరగాయలు కొనేముందు రెండుసార్లు ఆలోచించే తల్లి రూపంలో.. ధరలు పెరగడంతో పిల్లల చదువు ఖర్చులను తగ్గించుకునే కుటుంబం రూపంలో కనిపిస్తుంది. పేదరికం అంటే కేవలం తక్కువ ఆదాయం కాదు. మంచి ఆహారం అందకపోవడం, సరైన వైద్యం పొందలేకపోవడం, పిల్లలకు నాణ్యమైన విద్య అందించలేకపోవడం కూడా పేదరికం యొక్క రూపాలే. ఇవి పాఠ్యపుస్తకాలలోని గణాంకాలు మాత్రమే కాదు.. కోట్లాది భారతీయుల రోజువారీ వాస్తవాలు.

### మహిళల ఆర్థిక స్వాతంత్ర్యం.. దేశ అభివృద్ధికి కీలకం

ఒక మహిళగా, ఆర్థిక శాస్త్ర అధ్యాపకురాలిగా ఈ అంశం నాకు మరింత దగ్గరైనది. ఒక మహిళకు విద్య, నైపుణ్యం లేదా ఉద్యోగం లభించినప్పుడు మారేది ఆమె జీవితం మాత్రమే కాదు. ఆమె కుటుంబం మొత్తం భవిష్యత్తు మారుతుంది. తరచుగా తదుపరి తరం అవకాశాలు కూడా మెరుగుపడతాయి.అయితే ఉద్యోగాలు, వేతనాలు, భద్రత వంటి అంశాల్లో అనేక మంది మహిళలకు ఇప్పటికీ సమాన అవకాశాలు అందడం లేదు. జనాభాలో సగభాగాన్ని వెనుకకు వదిలిపెట్టి ఏ దేశమూ సంపూర్ణ అభివృద్ధిని సాధించలేదు. లిలిమహిళల ఆర్థిక స్వాతంత్ర్యం దేశ ఆర్థిక ప్రగతికి అవసరమైన పునాది. లిలి

### అసమానత.. విస్మరించలేని అంతరం

భారత ఆర్థిక వ్యవస్థ గణనీయంగా అభివృద్ధి చెందింది. అయితే ఆ అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు సమానంగా చేరుతున్నాయా అనేది మనం ఆలోచించాల్సిన అంశం. కొంతమందికి అత్యుత్తమ విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు అందుతుండగా, మరికొందరికి ప్రాథమిక అవకాశాలే అందకపోవడం అసమానతకు నిదర్శనం. ఒక వ్యక్తి ఎక్కడ జన్మించాడు, ఏ కుటుంబంలో పుట్టాడు అనే అంశాలు అతని భవిష్యత్తును నిర్ణయించే పరిస్థితి మారాలి.

ఆర్థిక వృద్ధి ముఖ్యం.. కానీ సమగ్ర ఆర్థిక అభివృద్ధి మరింత ముఖ్యం.

### విద్య.. భవిష్యత్తుపై నిజమైన పెట్టుబడి

నేను నా విద్యార్థులతో తరచూ చెప్పే మాట ఒకటే---లిలిఒక దేశపు నిజమైన సంపద దాని సహజ వనరులు మాత్రమే కాదు.. ఆ దేశ ప్రజలే. విద్య, నైపుణ్యాలపై పెట్టుబడి పెట్టడం అంటే కేవలం నిధులు ఖర్చు చేయడం కాదు; దేశ భవిష్యత్తును నిర్మించడం. నాణ్యమైన విద్య పొందిన యువత మెరుగైన ఉపాధిని పొందడమే కాకుండా, సమాజం మరియు దేశ ఆర్థిక వ్యవస్థకు మరింత విలువను సృష్టించగలరు.


### నిజమైన స్వేచ్ఛ ఎలా ఉండాలి?

ఈ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా లిలి'80 ఏళ్లలో మనం ఏమి సాధించాం?'లిలి అనే ప్రశ్నతో పాటు మరో ప్రశ్న కూడా వేసుకోవాలి---లిలి'రాబోయే 20 సంవత్సరాల్లో ఎలాంటి భారతదేశాన్ని నిర్మించాలి?'ఆర్థిక వృద్ధి కేవలం జీడీపీ గణాంకాల్లో కనిపించకూడదు. అది ఒక రైతు ఆదాయంలో, ఒక కార్మికుడి గౌరవంలో, ఒక యువకుడి ఉద్యోగంలో, ఒక మహిళ ఆర్థిక స్వాతంత్ర్యంలో కనిపించాలి. ప్రతి పౌరుడికీ నాణ్యమైన విద్య, సముచితమైన ఉపాధి, అందుబాటులో ఉండే నాణ్యమైన ఆరోగ్య సేవలు, సమాన అవకాశాలు లభించే భారతదేశమే మన లక్ష్యం కావాలి. రాజకీయ హక్కులు కాగితంపై మాత్రమే ఉండకుండా, వాటి ఫలితాలు ప్రతి భారతీయుడి రోజువారీ జీవితంలో కనిపించాలి. రాజకీయ స్వేచ్ఛ మన భవిష్యత్తును మనమే తీర్చిదిద్దుకునే హక్కును ఇచ్చింది. ఇప్పుడు ఆ స్వేచ్ఛను ప్రతి భారతీయుడి మెరుగైన జీవితంగా మార్చే బాధ్యత మన ఆర్థిక అభివృద్ధిపై ఉంది. స్వాతంత్ర్యం అంటే కేవలం మన దేశాన్ని మనమే పాలించుకోవడం కాదు. ప్రతి భారతీయుడూ గౌరవంతో, అవకాశాలతో, భద్రతతో తన జీవితాన్ని తానే నిర్మించుకోగలగడం. అదే నిజమైన ఆర్థిక స్వేచ్ఛ.

రచన: మదీహా ఫిర్దౌస్
ఆర్థిక శాస్త్ర అధ్యాపకురాలు
వై.ఆర్.ఎం. డిగ్రీ కళాశాల, కల్వకుర్తి

## ఆత్మకూరు(ఎం)మండలంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు 14/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన పరశురాములు సోదరుడి కుమార్తెల నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొన్నారు. అనంతరం సత్తయ్య సతీమణి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని మరియు తాల్లపల్లి నరసింహ కుమార్తె అపర్ణ ఇటీవల మరణించగ వారి కుటుంబాలను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి.వీరివెంటా మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ

**క్షయ రహిత సమాజానికి దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి: డి ఎం హెచ్ ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్**

**మంచిర్యాల లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 25 మందికి కిట్ల అందజేత**



**మంచిర్యాల (తాజా వార్త):** క్షయ వ్యాధిగ్రస్తులు త్వరితగతిన కోలుకోవడంలో పౌష్టికాహారం అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని, వ్యాధి నివారణకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మంచిర్యాల భగత్ సింగ్ నగర్‌లోని లైన్స్ క్లబ్ ఆడిటోరియంలో మంచిర్యాల్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మంచిర్యాల కి చెందిన 25 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులకు అండగా నిలిచి, ఉచితంగా పౌష్టికాహార కిట్లను అందించిన లైన్స్ క్లబ్ ప్రతినిధులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ పరంగా టీబీ బాధితులను గుర్తించి, ఉచితంగా మందులు అందించడంతో పాటు 'నిక్షయ్ పోషణ్ యోజన' ద్వారా నెలకు రూ. 1,000 అందజేస్తున్నామని వివరించారు. దీనికి తోడు ఎన్జీవోలు, దాతల సహకారంతో పోషకాహార కిట్లు అందించడం వల్ల బాధితుల్లో రోగ నిరోధక శక్తి పెరిగి, ఇతర అనారోగ్య సమస్యల బారిన పడకుండా త్వరగా కోలుకుంటారని పేర్కొన్నారు. జిల్లాలోని మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ఈ సత్కార్యానికి శ్రీకారం చుట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల లైన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, మధుసూదన్ రెడ్డి, ఇతర లైన్స్ క్లబ్ సభ్యులు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్కా వెంకటేశ్వర్, సీహెచ్‌ఓలు నాందేవ్, శ్రీనివాస్, అల్లాడి శ్రీనివాస్, క్షయ వ్యాధి సమన్వయకర్త సురేందర్, సాయిరెడ్డి, ఎస్‌టీఎస్‌లు మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# హెచ్ఐవీపై రెండు నెలల అవగాహన: డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్


**క్యూఆర్ కోడ్‌తో స్వీయ ప్రమాద అంచనా.. గోప్యమైన సమాచారం కోసం 1097**



**మంచిర్యాల, ఆగస్టు 14(క్రైమ్ మిర్రర్):** హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రెండు నెలల సమగ్ర సమాచార, విద్య, ప్రచార (ఐఈసీ) కార్యక్రమాన్ని డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ ప్రారంభించారు. ఆగస్టు 12 నుంచి అక్టోబరు 12 వరకు జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలతోపాటు ఇంటింటి ప్రచారం చేపట్టనున్నారు. హెచ్ఐవీ వ్యాప్తి నివారణలో స్వీయ ప్రమాద అవగాహన కీలకమని డాక్టర్ నరేందర్ రాథోడ్ తెలిపారు. నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (నాకో) రూపొందించిన ప్రత్యేక క్యూఆర్ కోడ్ ద్వారా వ్యక్తిగత హెచ్ఐవీ ప్రమాదాన్ని స్వయంగా అంచనా వేసుకునే అవకాశం ఉందన్నారు. ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేలా జిల్లా వ్యాప్తంగా ప్రధాన బహిరంగ ప్రదేశాల్లో క్యూఆర్ కోడ్‌లను ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు. హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై సందేహాలు, సమాచారం కోసం జాతీయ టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ 1097ను వినియోగించుకోవాలని సూచించారు. గోప్యమైన కౌన్సెలింగ్, సమాచారాన్ని అందించే ఈ సేవ 14 భాషల్లో అందుబాటులో ఉందన్నారు. ప్రజలు ఈ డిజిటల్ సదుపాయాలను వినియోగించుకోవడంతోపాటు సమీపంలోని సమీకృత కౌన్సెలింగ్, పరీక్ష కేంద్రాల్లో (ఐసీటీసీ) హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవాలని డీఎంహెచ్ఓ కోరారు. హెచ్ఐవీపై అపోహలు తొలగించి, వ్యాధి నివారణపై ప్రజల్లో అవగాహన పెంచడమే ప్రచారం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, డిప్యూటీ సీపీఎం నీలిమ, సీఎస్ఓ రాజేష్, డీఎండీఓ సంతోష్, టీఐ స్నేహ, పీఎం పవన్, డీపీఓ ఎన్‌హెచ్ఎం ప్రశాంతి, ఎల్‌డబ్ల్యూఎస్ సూపర్‌వైజర్ శ్రీకాంత్, డీపీసీ టీబీ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య**



**మంచిర్యాల, ఆగస్టు 14 (క్రైమ్ మిర్రర్ ):** ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం చెన్నూర్ మండలం సోమనపల్లిలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యావ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యమిస్తోందన్నారు. నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా వేగం పెంచి సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం గ్రామంలో కొనసాగుతున్న పంట కుంటల మార్కింగ్ పనులను పరిశీలించి, నిబంధనల మేరకు నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భీమారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, వంటశాల, పారిశుధ్యం, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులు, గుత్తేదారును ఆదేశించారు. విద్యార్థులకు అందుతున్న వసతులు, విద్యాబోధన, వసతి సౌకర్యాలు, భోజన నాణ్యతపై వివరాలు తెలుసుకున్నారు. బేస్‌లైన్ పరీక్ష ఫలితాల ఆధారంగా విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. హాజరు పట్టికలు, నిర్వహణ రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 14:** 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సంగారెడ్డి జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ తెలిపారు. ఆగస్టు 15 న ఉదయం 9:30 గంటలకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహా ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించనున్నట్లు వెల్లడించారు. వేడుకల నేపథ్యంలో పరేడ్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న పోలీసు సిబ్బంది పరేడ్ ప్రాక్టీస్‌ను అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరేడ్‌లో క్రమశిక్షణ, సమన్వయం అత్యంత కీలకమని, ఇవే పరేడ్‌కు ప్రత్యేక అందాన్ని తీసుకువస్తాయని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరేడ్ గ్రౌండ్స్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. జాగిలాలు, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌లతో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసు శాఖ అన్ని చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు.

## మండల ప్రజావాణి నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**ఆగస్టు 17 నుంచి మండల ప్రజావాణి.. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** మండల స్థాయిలో ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో ఆగస్టు 17వ తేదీ (సోమవారం) నుంచి ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించుచున్న ప్రజావాణి కార్యక్రమాన్ని మండల కేంద్రాల్లోను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో మండల ప్రజావాణి నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి శ్రీజ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మండల ప్రజావాణి కార్యక్రమాన్ని సంబంధిత ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించాలన్నారు. మండల ప్రజావాణి నిర్వహణకు అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణను ఆగస్టు 16వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లకు లాగిన్ ఐడీలు యూజర్ గైడ్స్ అందజేయాలని సూచించారు. ప్రజావాణి నిర్వహించే ప్రదేశంలో ప్రజలకు అధికారులకు అనుకూలంగా సీటింగ్ ఏర్పాట్లు చేయడంతో పాటు కంప్యూటర్ ప్రింటర్ స్కానర్ తదితర పరికరాలను సిద్ధంగా ఉంచాలని అన్నారు. మండల ప్రజావాణి ప్రారంభం నిర్వహణపై విస్తృతంగా ప్రచారం చేపట్టాలని మండల స్థాయి అధికారులందరూ తప్పనిసరిగా హాజరయ్యేలా ముందస్తుగా సమాచారం పంపాలని ఆదేశించారు. ఈ సమీక్షలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి పుల్లయ్య, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వర్లు ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ డీఎంహెచ్ఓ డాక్టర్ రామారావు డీసీఓ గంగాధర్ డీఎస్ఓ చందన్ కుమార్ విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి ఆర్డబ్ల్యూఎస్ ఇఇ వాణిశ్రీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# త్రివర్ణ పతాకాలతో ముస్తాబైన పాఠశాలలు

- దేశభక్తి గీతాలతో మార్మోగనున్న క్యాంపస్‌లు
- స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళి
- దేశభక్తి స్ఫూర్తిని నింపేలా వేడుకలు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జయశంకర్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు ముస్తాబయ్యాయి. శనివారం ఆగస్టు 15న దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ జెండా ఆవిష్కరణ, జాతీయ గీతాలాపన, దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల ప్రసంగాలు తదితర కార్యక్రమాలను నిర్వహించేందుకు ఉపాధ్యాయులు, నిర్వాహకులు సన్నాహాలు చేశారు.

**దేశభక్తి నినాదాలతో మార్మోగనున్న విద్యాసంస్థలు**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యాసంస్థలను జాతీయ జెండా రంగులతో అలంకరించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, ప్రసంగాలు, సాంస్కృతిక ప్రదర్శనలకు సిద్ధమయ్యారు. పలుచోట్ల స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

**జాతీయ జెండాకు ఘన నివాళి..!!**

వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించనున్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ సేవ, ఐక్యత, సమగ్రత, బాధ్యత వంటి అంశాలపై సందేశాలు ఇవ్వనున్నారు.

**విద్యార్థుల్లో దేశభక్తి స్ఫూర్తి నింపేలా కార్యక్రమాలు**

విద్యార్థులకు స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర, జాతీయ నాయకుల త్యాగాలు, రాజ్యాంగ విలువలు, దేశ పౌరుల బాధ్యతలపై అవగాహన కల్పించనున్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ వ్యాసరచన, వక్తృత్వం, దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర కార్యక్రమాలను నిర్వహించేందుకు ఆయా విద్యాసంస్థలు సిద్ధమయ్యాయి.

**79 ఏళ్ల స్వాతంత్ర్య ప్రస్థానం..!!**

1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం లభించింది. 2026 ఆగస్టు 15 నాటికి దేశం స్వాతంత్ర్యం సాధించి 79 సంవత్సరాలు పూర్తి చేసుకుని 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటోంది.

**ఘనంగా నిర్వహించేందుకు అధికారుల ఆదేశాలు**

జయశంకర్ జిల్లా వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావనను మరింత బలోపేతం చేస్తూ, దేశ అభివృద్ధిలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలనే సంకల్పాన్ని తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు.



# నేర నియంత్రణలో రాజీ ఉండదు

**పెండింగ్ కేసులు, సైబర్ నేరాల దర్యాప్తు, మహిళలు--చిన్నారుల భద్రతకు ప్రాధాన్యత.**

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.**



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 14:** జిల్లాలోని నేర పరిస్థితులు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతిపై జిల్లాలోని పోలీసు అధికారులతో సమీక్షించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్ష పడేలా చేసి బాధితులకు న్యాయం అందించాలని ఎస్పీ సూచించారు. కేసుల దర్యాప్తులో జాప్యం, నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, బాధ్యతారహితంగా వ్యవహరించే అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు, బాలికలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, భరోసా కేంద్రం, షీ-టీమ్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి హాట్‌స్పాట్లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సైబర్ నేరాలపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పించాలని, సైబర్ మోసాలపై ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి బాధితులకు అండగా నిలవాలని, కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని సూచించారు. సిసిటిఎన్ఎస్ 2.0లో పెండింగ్ వివరాలను సకాలంలో నమోదు చేయడంతో పాటు నాట్ గ్రిడ్ వినియోగాన్ని పెంచాలని తెలిపారు.రౌడీ షీట్లు, మిస్సింగ్ కేసులు, పోక్సో, ఎస్సీ/ఎస్టీ, మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. సీసీటీవీ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేసి కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు.డయల్-100కు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు సహాయం అందించాలని, పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్‌పై నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వర్చువల్ సమావేశంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్‌తో పాటు జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# గిన్నీస్ వరల్డ్ రికార్డ్ లో ఆదిత్య విద్యార్థులు.

**అంతర్జాతీయ కరాటే పోటీలో ఉత్తమ ప్రతిభ**

**అభినందించిన ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి.**

**హర్షం వ్యక్తం చేసిన యాజమాన్యం కడియాల వెంకట్, ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి**



**ఎటపాక ఆగస్టు 14:** ఎటపాక తోటపల్లి గ్రామంలో శ్రీ ఆదిత్య స్కూల్ విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగిన ప్రతిభను వెలికితీయాలని త ద్వారా వారిలో పట్టుదల పెరగడంతో పాటు వివిధ స్థాయిల్లో రాణిస్తారని ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి అన్నారు. ఏప్రిల్ 26న హైదరాబాద్‌లో విజన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, జేఆర్ ఇంటర్నేషనల్ తైక్వాండో అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ కరాటే ప్రదర్శనలో ఎటపాక మండలం తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ లో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో 1,212 మంది పాల్గొన్నారు. కాగా ఆదిత్య స్కూల్ తరుపున పాల్గొన్న ముగ్గురు విద్యార్థులు గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు సంపాదించారు. ఈ నేపథ్యంలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఎటపాక మండలం పర్యటనలో భాగంగా త్రిపుర పెంటవీడులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసే కార్యక్రమంలో అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని నియోజక వర్గం పేరు నిలబెట్టి గిన్నీస్ వరల్డ్ రికార్డ్ లో స్థానం పొందిన తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ విద్యార్థులు పునుగుపాటి సాయి అనన్య, పులుసు దీప్తి, తొమ్మిదేళ్ళ చిన్న వయసులోనే రోహిత్ కరాటేలో అద్భుత ప్రతిభ కనబరిచి గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించిన రోహిత్ వర్మ ను ప్రశంసించారు.. విద్యార్థుల ప్రతిభను గుర్తిస్తూ వారి భవిష్యత్తుకు దోహదపడుతున్న యాజమాన్యం కడియాల వెంకట్ ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి లను అభినందించారు. ఇలాంటి విద్యార్థులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ముందుగా పిల్లల్లో ప్రతిభను గుర్తించాలని గుర్తుచేశారు. అనంతరం గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లో సాధించిన ప్రశంస పత్రం, మెడల్ అందజేశారు. అనంతరం కరెస్పాండెంట్ వెంకట్ ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ పాఠశాలలో గత తొమ్మిదేళ్లుగా ఉచితంగా కరాటే శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. అవకాశాలను అందించుకోవాలని, తల్లిదండ్రుల భాగస్వామ్యం అవసరమన్నారు. కరాటే మాస్టర్ ముత్తు తేజ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పంకేన కేజీబీవీ డిజిటల్ బోర్డ్ చోరీ కేసు ఛేదన

- అర్ధరాత్రి కేజీబీవీ లోకి ప్రవేశించి డిజిటల్ బోర్డ్ చోరీ
- బొమ్మాపూర్ క్రాస్‌రోడ్ వద్ద ఇద్దరు నిందితుల అరెస్ట్
- మేజిస్ట్రేట్ ఎదుట హాజరు, నిందితులకు జ్యుడీషియల్ రిమాండ్

**క్రైమ్ మిర్రర్, పలిమెల ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం పంకేన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో జరిగిన డిజిటల్ బోర్డ్ చోరీ కేసును పలిమెల పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని, వారి నుంచి చోరీకి గురైన డిజిటల్ బోర్డ్‌ను స్వాధీనం చేసుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ ఫిర్యాదు మేరకు పలిమెల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ శశాంక్ ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో 13-08-2026న బొమ్మాపూర్ క్రాస్‌రోడ్ వద్ద ఇద్దరు అనుమానాస్పద వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా, డిజిటల్ బోర్డ్ చోరీకి సంబంధించిన వివరాలను వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. 02-08-2026 అర్ధరాత్రి పంకేన కేజీబీవీ లోకి ప్రవేశించి, తాళం వేసిన తలుపును బలంగా నెట్టి లోపలికి వెళ్లి డిజిటల్ బోర్డ్‌ను చోరీ చేసినట్లు నిందితులు అంగీకరించినట్లు పేర్కొన్నారు. నిందితుల నుంచి డిజిటల్ బోర్డ్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు, వారిని మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా, కోర్టు ఆదేశాల మేరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

# భద్రాచలంలో జనసేన పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

**భారీ బైక్ ర్యాలీతో తరలిరావాలని శ్రేణులకు పిలుపు.**

**భద్రాద్రి కొత్తగూడెం ఆగష్టు 14:** భద్రాచలం నియోజకవర్గంలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా శనివారం రోజున ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ స్థానిక నాయకులు అల్లాడి వెంకటేశ్వరరావు. బండి రాంప్రసాద్. వెల్లడించారు. ఈ మేరకు నియోజకవర్గ కేంద్రంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయకులు వివరాలను వెల్లడించారు..ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. స్థానిక కేకే ఫంక్షన్ హాల్ నందు ఈ కీలక సమావేశం జరగనుందని తెలిపారు. సమావేశానికి ముందు నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ కేడర్‌లో నూతనోత్సాహం నింపేలా భారీ ఎత్తున బైక్ ర్యాలీని చేపట్టనున్నట్లు ప్రకటించారు. భద్రాచలం బ్రిడ్జి సెంటర్ నుండి ప్రారంభమై పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కేకే ఫంక్షన్ హాల్ వరకు సాగనుందని తెలిపారు. భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం, నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై పోరాటం, పార్టీ నిర్మాణం, భవిష్యత్ రాజకీయ కార్యాచరణ తదితర కీలక అంశాలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించి కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నట్లు నేతలు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రజల పక్షాన నిలిచి జనసేన పార్టీ చేపట్టబోయే సేవా మరియు రాజకీయ



కార్యక్రమాలకు ఈ సమావేశం నాంది కానుందని తెలిపారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉంది. ఈ సమావేశం నియోజకవర్గంలో పార్టీని మరింత ముందుకు నడిపించేందుకు ఉపకరిస్తుంది. ఈ కార్యక్రమానికి భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలు, గ్రామాల నుంచి జనసేన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, జనసేనాని అభిమానులు మరియు యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి బైక్ ర్యాలీని, అనంతరం జరిగే సదస్సును విజయవంతం చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, క్రియాశీల కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ..

**చండూరు, క్రైమ్ మిర్రర్:** భారతదేశ స్వాతంత్ర్య స్ఫూర్తిని, జాతీయ సమైక్యతను చాటిచెప్పే ఉద్దేశంతో చండూరు మండల మరియు మున్సిపల్ అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు, భూతరాజు శ్రీహరి ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో తిరంగా ర్యాలీని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత మరియు స్థానిక వివిధ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని చేతుల్లో జాతీయ జెండాలను పట్టుకొని దేశభక్తి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. పట్టణ ప్రధాన వీధుల గుండా సాగిన ర్యాలీ దేశభక్తి వాతావరణాన్ని నెలకొల్పింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానెల్ అధికార ప్రతినిధి బొమ్మరబోయిన రాజు ముదిరాజ్ మాట్లాడుతూ, జాతీయ జెండా మన దేశ గౌరవానికి, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు, రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం మాట్లాడుతూ ప్రజల్లో దేశభక్తి భావాన్ని మరింత పెంపొందించడంతో పాటు, యువతలో జాతీయ సమైక్యత మరియు దేశ సేవ పట్ల స్ఫూర్తిని కల్పించడమే ఈ తిరంగా ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొబ్బల మురళి మనోహర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరేకంటి లింగస్వామి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి,



పేర్ల గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు తడకమల్ల అశ్విని శ్రీధర్, మాదగోని వెంకన్న గౌడ్, జిల్లా నాయకులు బోడ ఆంజనేయులు, రావిరాల శ్రీను,బొబ్బల శివ, సామ వెంకట్ రెడ్డి, దోటి కిరణ్, ప్రధాన కార్యదర్శులు పడసనబోయిన శ్రీను, ఆవుల అశోక్ యాదవ్, సోమ శంకర్, చేనేత సంఘం డైరెక్టర్లు చెరిపల్లి కృష్ణ, కోమటి ఓంకారం, నర్సింహ, కర్నాటి శ్రీను ఉపాధ్యక్షులు నలపరాజు యాదగిరి, మన్నెం ప్రవీణ్, చెనగాని శేఖర్,కార్యదర్శులు దాసరి శంకర్, ఇరిగి శివ, బీజేవైఎం జిల్లా నాయకులు వేముల పవన్,భూతరాజు వేణు బూత్ అధ్యక్షులు నిమ్మల వెంకన్న, పులకరం నాగరాజు, తరికంటి రాజు, భూతరాజు గణేష్, దోటి నవీన్,కార్యకర్తలు, యువత,మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

# సీనియారిటీ ఆధారంగా అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఎంఆర్ఓకు వినతి

**జర్నలిస్టులకు ఇళ్ల కేటాయింపు నిష్పక్షపాతంగా జరగాలి**

**కూకట్‌పల్లి ఎంఆర్ఓ అశోక్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీనియర్ జర్నలిస్టులు**



**కూకట్ పల్లి, ఆగస్టు 14 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి మండల పరిధిలో జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాలని కోరుతూ సీనియర్ జర్నలిస్టులు మండల రెవెన్యూ అధికారి అశోక్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. ఇళ్ల స్థలాల కేటాయింపులో అర్హత, సీనియారిటీ, వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించిన అనంతరం పారదర్శకంగా కేటాయింపులు చేపట్టాలని కోరారు. ఏ విధమైన రాజకీయ, వ్యక్తిగత లేదా ఇతర ప్రభావాలకు తావులేకుండా అర్హులైన జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ను కలిసి ఇదే విషయం పై వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు.

**సీనియారిటీ ఆధారంగా పరిశీలిస్తాం: ఎంఆర్ఓ**

వినతిపత్రాన్ని స్వీకరించిన ఎంఆర్ఓ అశోక్‌కుమార్ స్పందిస్తూ.. జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాల కేటాయింపునకు సంబంధించిన అంశాలను నిబంధనల ప్రకారం పరిశీలిస్తామని తెలిపారు. అర్హత, సీనియారిటీ, క్షేత్రస్థాయి వాస్తవాలను పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ప్రక్రియను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అర్హులైన జర్నలిస్టులకు న్యాయం జరిగేలా సంబంధిత అంశాలను పరిశీలిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కట్టెల మల్లేష్, సి. హెచ్. రామారావు, మండపాక కళ్యాణ్ చక్రవర్తి, దాదె వెంకట్, ఎం.ఎస్. ఆనంద్‌రావు, అంబటి వెంకట్, జంగాల నాగార్జున, బి. శంకర్ పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కఠిన ఆదేశాలు.



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 14(క్రైమ్ మిర్రర్):** మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో, జనగాం గ్రామ సర్పంచ్ లోడే రఘు గౌడ్, వాచ్య తండా సర్పంచ్ వాంకుడోత్ సుధాకర్ ప్రత్యేక చొరవతో జనగాం గ్రామం నుండి వాచ్ తండా వరకు బీటీ 3.5 రోడ్డు మంజూరైన సంగతి తెలిసిందే.అయితే, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ రోడ్డు పనుల్లో ఆలస్యం జరుగుతుండటంతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్రంగా స్పందించారు.సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా... వచ్చే రెండు రోజుల్లోనే పనులు వెంటనే ప్రారంభించాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు! ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని, పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. గ్రామ ప్రజల ఇబ్బందులను గుర్తించి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, అలాగే ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న సర్పంచ్ లోడే రఘు గౌడ్, వాంకుడోత్ సుధాకర్ కి జనగాం మరియు వాచ్య తండా నివాసులు, ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

# రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన బీరంగూడ నారాయణ హైస్కూల్ ఉపాధ్యాయులు

**ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలతో ఘన సత్కారం**

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 14:** నారాయణ విద్యా సంస్థలు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన "అస్పైర్ సమ్మిట్ 3.0" కార్యక్రమంలో బీరంగూడ నారాయణ హైస్కూల్ ఉపాధ్యాయులు పలు ప్రతిష్ఠాత్మక అవార్డులు అందుకుని సత్తా చాటారు. పాఠశాలలో విద్యార్థుల డ్రాప్‌అవుట్ శాతాన్ని నియంత్రించేందుకు చేపట్టిన ప్రత్యేక చర్యలకు గుర్తింపుగా పాఠశాలకు ప్రత్యేక అవార్డు లభించింది. ఈ పురస్కారాన్ని ఏజీఎం వేణుగోపాల్‌రావు, ప్రధానోపాధ్యాయురాలు శ్రీవిద్య, ఈ-చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ శేషారత్నం, ఈ-కిడ్జ్ వైస్ ప్రిన్సిపాల్ పవిత్ర రుతుజా, అకాడమిక్ డీన్ నరసింహ, ఆర్ఐ చక్రధర్, ఏఓ శివ తదితరులు డైరెక్టర్ రమా చేతుల మీదుగా అందుకున్నారు. అదేవిధంగా సబ్జెక్టు ఫలితాల్లో తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించడంలో విశేష కృషి చేసిన ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు లభించాయి. గణిత విభాగంలో చంద్రకళ, రవళి, విజ్ఞానశాస్త్ర విభాగంలో నరసింహం, రమ్య, వసిని, సాంఘిక శాస్త్ర విభాగంలో రసజ్ఞ, తమ అత్యుత్తమ బోధనకు ఈ పురస్కారాలను అందుకున్నారు. ఈ విజయాల వెనుక కృషి చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, యాజమాన్యానికి పాఠశాల ప్రతినిధులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

